RNI-TELTEL/2017/72695

20 సెప్టెంబర్ 2023

# శుభ తెలంగాణ

బుధవారం | మేడ్చల్

ఎడిటర్: చంద్రశేఖర్

సంపుటి : 6, సంచిక :197

వెల:3 రూ/-

www.subhatelangana.in

Published From Medchal, Circulated at Jagtial, Jangaon, Jayashankar, Bhoopalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak, Medchal, Nagarkurnool, Nalgonda, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla, Rangareddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal (Rural), Warangal (Urban), Yadadri, Bhuvanagiri.

## ఇది దేశంలోని ప్రతి ఒక్క మహిళ విజయం



మహిళా రిజర్వేషన్ బిల్లు పార్లమెంట్‌లో ప్రవేశపెట్టబోవడంపై హర్షం

ఎలాంటి అడ్డంకి లేకుండా లోక్‌సభలో సాఫీగా ఆమోదం పొందాలని ఆకాంక్ష

ఇది దేశ ప్రజాస్వామ్యాన్ని మరింత బలోపేతం చేస్తుందన్న కవిత

**హైదరాబాద్(శుభ తెలంగాణ):** మహిళా రిజర్వేషన్ బిల్లుకు కేంద్ర క్యాబినెట్ ఆమోదం తెలపడంపై బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత హర్షం వ్యక్తం చేశారు. మహిళా రిజర్వేషన్ బిల్లును పార్లమెంట్‌లో ప్రవేశపెట్టబోవడం దేశంలోని ప్రతి ఒక్క మహిళ సాధించిన అద్భుత విజయం అన్నారు. లోక్‌సభలో అధికార బీజేపీకి స్పష్టమైన మెజారిటీ ఉన్నందున ఈ బిల్లు ఎలాంటి ఆమోదం ఎలాంటి అడ్డంకులు లేకుండా సాఫీగా సాగాలని ఆకాంక్షించారు. 'మహిళా రిజర్వేషన్ బిల్లు పార్లమెంట్‌లో ప్రవేశపెట్టబోతున్నందున ఇది మన దేశంలోని ప్రతి ఒక్క మహిళ సాధించిన ముఖ్యమైన విజయం.

వివరాలు 2లో..

## కాంగ్రెస్‌కు అధికారం ఇస్తే ఆరు నెలలకు

# ఓ సీఎం మారుతారు

కాంగ్రెస్, ప్రధాని మోదీపై హరీశ్ రావు తీవ్ర విమర్శలు

కర్ణాటకలో ఇచ్చిన హామీలను నెరవేర్చారా? అని కాంగ్రెస్‌కు ప్రశ్న

అవకాశం వచ్చినప్పుడల్లా తెలంగాణపై మోదీ విషం చిమ్ముతున్నారని ఆగ్రహం



**హైదరాబాద్(శుభ తెలంగాణ):** తెలంగాణలో కాంగ్రెస్ అధికారం లోకి వస్తే ఆరునెలలకు ఓ ముఖ్య మంత్రి మారుతారని మంత్రి హరీశ్ రావు ఎద్దేవా చేశారు. సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్‌లో ఆయన మాట్లాడుతూ... తాము అధికారం లోకి వస్తే చాలా చేస్తామంటూ కాంగ్రెస్ హామీలు ఇస్తోందని కానీ కర్ణాటకలో ఇచ్చిన హామీలను నెరవేర్చారా? అని ప్రశ్నించారు. కర్ణాటకలో ఆసుపత్రులు బాగా లేవని సరిహద్దు గ్రామాల వారు తెలంగాణకు వచ్చి చికిత్స చేయిం చుకుంటు న్నారన్నారు. కాంగ్రెస్ పార్టీ బాస్ ఢిల్లీలో ఉంటారని, వారు కనీసం మంచినీళ్లు తాగాలన్నా ఢిల్లీకి పరుగెడతారని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ జూటా మాటలు, అబద్దాలు ప్రచారం చేస్తోందన్నారు. అవకాశం వచ్చిన ప్రతిసారి తెలం గాణపై మోదీ విషం చిమ్ముతున్నా రన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడ నప్పుడు రాష్ట్ర ప్రజలు సంబరాలు చేసుకోలేదని మోదీ అవమానించా రని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ ఏర్పడగానే మోదీ అన్యా యం చేశారన్నారు. రాత్రికి రాత్రి ఏడు మండలాలను ఏపీలో కలిపే శారన్నారు. పరిపాలన వికేంద్రీక రణ జరగాలని, పాలన ప్రజలకు చేరువ కావాలని కేసీఆర్ ఆకాంక్ష అని, అందులో భాగంగానే కొత్త జిల్లాలు, గ్రామాలు, మండలా లను ఏర్పాటు చేశారన్నారు. కాం గ్రెస్ పాలనలో వైఎస్ రాజశేఖరరెడ్డి ఉచిత కరెంట్ అన్నారని, కానీ అది ఉత్త కరెంట్ అయిందని, నాడు కాలిపోయే మోటార్లు, పేలిపోయే ట్రాన్సుఫార్మర్లు దర్శనమిచ్చేవన్నారు.

## ఐదు రోజుల్లో దేశం విడిచి వెళ్లాలి

భారత్‌లోని కెనడా దౌత్యవేత్తకు భారత్ ఆదేశాలు

- హర్దీప్ సింగ్ నిజ్జర్ హత్య వెనుక భారత్ హస్తముందని కెనడా ఆరోపణ
- కెనడాలోని భారత దౌత్యవేత్తపై బహిష్కరణ వేటు
- తీవ్రంగా స్పందించిన భారత్... కెనడా దౌత్యవేత్త పై వేటు

వివరాలు 2లో..



## లష్కరే తొయిబా కమాండర్ ఉజైర్ ఖాన్ హతం



హైదరాబాద్(శుభ తెలంగాణ): జమ్మూకశ్మీర్‌లోని అనంత్‌నాగ్ జి ల్లాలో భద్రతా బలగాలు, ఉగ్రవాదులకు మధ్య ఏడురోజులుగా జరుగుతున్న ఎన్‌కౌంటర్ ముగిసింది. లష్కరే తొయిబా కమాండర్

వివరాలు 2లో..

## మహిళా రిజర్వేషన్ బిల్లు మాదే

మహిళా రిజర్వేషన్ బిల్లుపై సోనియాగాంధీ కీలక వ్యాఖ్యలు

ఈ బిల్లు తమ కల అని వ్యాఖ్య

బిల్లు కోసం కాంగ్రెస్ ఎప్పటి నుంచో పట్టుబడుతోందన్న సోనియా



హైదరాబాద్(శుభ తెలంగాణ): ఎన్నో ఏళ్లుగా యావత్ దేశం ఎదురు చూస్తున్న మహిళా రిజర్వేషన్ బిల్లు ఇంతవ రకు పార్లమెంటులో ఆమోదానికి నోచుకో లేదు. ఇప్పటి వరకు పలుమార్లు పార్లమెం టులో ఈ బిల్లును ప్రవేశపెట్టినప్పటికీ... పూర్తి స్థాయి మెజార్టీ లభించక అన్నిసార్లు బిల్లు వీగిపోయింది. ఈసారి అ బిల్లు గట్టెక్కే అవకాశాలు ఉన్నాయి. నిన్న పార్లమెంటు ప్రత్యేక సమావేశాలు ప్రారంభమయ్యాయి. తొలిరోజు సమావేశాలు ముగిసిన తర్వాత ప్రధాని మోదీ అధ్యక్షతన కేబినెట్ భేటీ అయింది. ఈ భేటీలో చట్టసభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్ కల్పించే బిల్లుకు ఆమోదం తెలిపారు. విపక్షాలు కూడా ఈ బిల్లును స్వాగతిస్తుండటంతో... ఈసారి ఈ బిల్లు ఉభయసభల ఆమోదం పొందే అవకాశాలు కనిపిస్తున్నాయి.

వివరాలు 2లో..

## తెలంగాణలో ముస్లింలు సేఫ్ గా ఉన్నారు

కర్ణాటకలో బీజేపీ హయాంలో దారుణ పరిస్థితులు ఉన్నాయన్న ఒవైసీ

తెలంగాణలో అటువంటి పరిస్థితులు లేవని వెల్లడి

కేసీఆర్ పాలనలో శాంతిభద్రతలు మెరుగ్గా ఉన్నాయని కితాబు

కేసీఆర్ థర్డ్ ఫ్రంట్ కు నాయకత్వం వహించాలన్న ఎంఐఎం అధినేత

వివరాలు 2లో..



## హుస్సేన్ సాగర్ ఒడ్డున అందుబాటులోకి మరో పర్యాటక ప్రాంతం

- జలవిహార్ పక్కన 10 ఎకరాల్లో లేక్ ఫ్రంట్ పార్క్
- అభివృద్ధి చేసిన హెచ్ఎండీఏ
- త్వరలో ప్రారంభిస్తామని మంత్రి కేటీఆర్ వెల్లడి

వివరాలు 2లో..



## నారీ శక్తి బిల్లుకు భగవంతుడు నన్ను ఎంచుకున్నాడు

మహిళా రిజర్వేషన్ బిల్లుకు నారీ శక్తి వందన్ అని పేరు పెట్టినట్లు చెప్పిన ప్రధాని

నారీ శక్తి బిల్లును చట్టం చేసేందుకు తాము కట్టుబడి ఉన్నామని స్పష్టీకరణ

మహిళా సాధికారతపై కేవలం ఉపన్యాసాలు ఇస్తే సరిపోదని వ్యాఖ్య



**హైదరాబాద్(శుభ తెలంగాణ):** మహిళా రిజర్వేషన్ బిల్లును తీసుకువచ్చే భాగ్యాన్ని ఆ భగవంతుడు తనకు ఇచ్చాడని ప్రధాని నరేంద్రమోదీ అన్నారు. ఈ బిల్లుకు తాము ముందడుగు వేయబోతున్నామన్నా రు. కొత్త పార్లమెంట్ భవనంలో సభ కొలువుదీరింది. ఈ సందర్భంగా ప్రధాని మోదీ మాట్లాడుతూ... మహిళా సాధికార తపై కేవలం ఉపన్యాసాలు ఇస్తే సరిపోద న్నారు. మహిళలకు రిజర్వేషన్ ఇచ్చే బిల్లు చాలాకాలంగా పెండింగ్‌లో ఉందని గుర్తి చేశారు. కానీ ఈ రోజు ఈ బిల్లును ప్రవేశపె ట్టాక ఈ రోజు చరిత్రలో నిలిచిపోతుం దన్నారు. ఈ బిల్లుకు నారీ శక్తి వందన్ అనే పేరు పెట్టినట్లు చెప్పారు. ఈ నారీ శక్తి బిల్లును చట్టం చేసేందుకు తాము కట్టుబడి ఉన్నామన్నారు. కాగా, మధ్యాహ్నం మూడు గంటలకు కొత్త పార్లమెంట్ భవనంలో మహిళా రిజర్వేషన్ బిల్లును ప్రవేశపెట్టనున్నారు.

## ఈ బిల్లు కోసం మోదీ ప్రభుత్వం ఇంత సమయం తీసుకోవడం బాధాకరం

పార్లమెంటులో మహిళా రిజర్వేషన్ బిల్లుపై షర్మిల ఆనందం

మహిళలం సమాన హక్కును పొందేందుకు అడుగు దూరంలో ఉన్నామని వ్యాఖ్య

రాజకీయాలకు అతీతంగా బిల్లుకు అందరూ మద్దతు పలకాలని విన్నపం



**హైదరాబాద్(శుభ తెలంగాణ):** ఎన్నో ఏళ్లుగా ఎదురు చూ స్తున్న మహిళా రిజర్వేషన్ బిల్లు పార్లమెంటులో ఆమో దం పొందేందుకు సర్వం సిద్ధమయింది. మహిళలకు చట్ట సభల్లో రిజర్వేషన్లు కల్పించే బిల్లుకు కేంద్ర కేబినెట్ ఆమోదం పలికింది. లోక్‌సభలో ఈ బిల్లును కేంద్ర మంత్రి అర్జున్ రామ్ ప్రవేశపెట్టారు. దీనిపై రేపు చర్చ జరగనుంది. మరోవైపు ఇది శుభపరిణామమని వైఎస్సార్టీపీ అధ్యక్షురాలు షర్మిల అన్నారు. జనాభాలో సగభాగమైన మహిళలం సమానహక్కు పొందేందుకు ఒక్క అడుగు దూరంలో ఉన్నామని చెప్పారు. ఇదే సమయంలో మోదీ ప్రభుత్వంపై ఆమె విమర్శలు గుప్పించారు. ఈ బిల్లును ప్రవేశ పెట్టేందుకు ఇంతకాలం తీసుకోవడం బాధాకరమని చెప్పారు. ఈ బిల్లును ఎవరూ కూడా రాజకీయ అవకాశవాదంగా తీసుకోవద్దని, అదే జరిగితే బిల్లు ముఖ్య ఉద్దేశం దెబ్బతినే అవకాశం ఉందని అన్నారు. రాజకీయాలకు అతీతంగా ఈ బిల్లుకు అందరం మద్దతు పలుకుదామని చెప్పారు.

# లష్కరే తొయిబా కమాండర్ ఉజైర్ ఖాన్ హతం

- మొదటి పేజి తరువాయి
ఉజైర్ ఖాన్‌ను భారత ఆర్మీ బలగాలు హతమార్చాయి. ఈ విషయాన్ని కాశ్మీర్ అదనపు డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్(ఏడీజీపీ) విజయ్ కుమార్ మంగళవారం (సెప్టెంబర్ 19న) చెప్పారు. కాల్పులు ముగిసిన తర్వాత భద్రతా సిబ్బంది రెండు మృతదేహాలు, ఆయుధాలను స్వాధీనం చేసుకున్నారు. ఆ రెండు మృతదేహాల్లో ఒకటి ఉజైర్ ఖాన్‌ది అని తెలిపారు. అనంతనాగ్ జిల్లాలోని కొకెర్‌నాగ్ ప్రాంతంలో దాగి ఉన్న ముష్కరుల కోసం భద్రతా సిబ్బంది గత మంగళవారం సెర్చ్ ఆపరేషన్ మొదలుపెట్టారు. ఆ మరుసటి రోజు(సెప్టెంబర్ 13) ఉదయం ఓ రహస్య ప్రాంతంలో వారు దాగి ఉన్నట్లు సమాచారం అందింది. దీంతో కర్నల్ మన్‌ప్రీత్ సింగ్ నేతృత్వంలోని బృందం అక్కడకు వెళ్లి దాడి మొదలుపెట్టింది. ఈ క్రమంలో ఉగ్రవాదులు ఒక్కసారిగా కాల్పులకు తెగబడ్డారు. తూటాలు తగలడంతో కర్నల్ మన్‌ప్రీత్ సింగ్‌తోపాటు మేజర్ ఆశిష్ ధొనక్, జమ్మూకశ్మీర్ పోలీసు విభాగానికి చెందిన డీఎస్పీ హుమయూన్ భట్ అమరులయ్యారు. అదే ఘటనలో ఓ జవాన్ ఆచూకీ గల్లంతయ్యింది. సెప్టెంబర్ 18 ఆ జవాను భౌతికకాయాన్ని పోలీసులు గుర్తించారు. అతడు పంజాబ్‌కు చెందిన సిపాయి ప్రదీప్ కుమార్ అని ఆర్మీ అధికారులు తెలిపారు. ఉజైర్ అనంత్‌నాగ్ ప్రాంతానికి చెందిన వ్యక్తి. అతడు 26 జులై 2022 నుంచి ఆచూకీ లేదని తెలుస్తోంది.

# చంద్రబాబు ఆరోగ్యంగా ఉండాలి



కూకట్పల్లి : తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకుంటూ శేర్లింగంపల్లి నియోజకవర్గం వివేకానంద నగర్ కాలనీలోని వెంకటేశ్వర స్వామి ఆలయంలో వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సుదర్శన యాగం నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. చంద్రబాబు నాయుడు ఈ కేసు నుంచి ఏ మచ్చా లేకుండా బయటపడాలని, ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుతూ యాగం జరిపించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షురాలు నందమూరి సుహాసిని, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి పాతూరి వెంకట్రావు, శేర్లింగంపల్లి నియోజకవర్గం ఇన్చార్జి కట్ట వెంకటేష్ గౌడ్, వివేకానంద నగర్ కాలనీవాసులు, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థి చదువుకు బండారి లక్ష్మారెడ్డి ఆర్థిక సహాయం..

**హెచ్ బి కాలనీ, సెప్టెంబర్ 19,(శుభ తెలంగాణ)**
మీర్ పేట్ డివిజన్ హెచ్ బి కాలనీ కి చెందిన అనిల్ కుమార్ - సరిత ల కుమార్తె ప్రవళిక సెయింట్.జాన్స్ పీజీ కళాశాలలో ఎంబీఏ మొదటి సంవత్సరం చదువుతుంది.ఫీజు కట్టలేక ఇబ్బంది పడుతున్నారు.
విషయం తెలుసుకున్న ఉప్పల్ నియోజకవర్గ బీ ఆర్ ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి సైనిక్ పూరి లోని తన కార్యాలయంలో ఆర్థిక సహాయాన్ని అందించడం జరిగింది. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ ఉప్పల్ నియోజకవర్గ పరిధిలోని చాలా మంది విద్యార్థులకు బి ఎల్ ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఆర్థిక సహాయం



అందజేయడం జరిగింది. అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మీర్ పేట్ హెచ్ బి కాలనీ డివిజన్ కార్పొరేటర్ ప్రభుదాస్, మాజీ కార్పొరేటర్ శ్రీనివాస్ రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు గుమ్మడి జంపాల్ రెడ్డి, దూసరి నవీన్ గౌడ్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్, ఎంఐఎం కలిసి బోగస్ ఓట్లు సృష్టిస్తున్నాయి : ఎమ్మెల్యే రాజాసింగ్




బీఆర్ఎస్, ఎంఐఎం కలిసి తెలంగాణ రాష్ట్రంలో బోగస్ ఓట్లు సృష్టిస్తున్నాయని గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ ఆరోపించారు. ఒక్కో నియోజకవర్గంలో 70 వేల బోగస్ ఓట్లకు కుట్ర జరుగుతోందని చెప్పారు. ఒక సెగ్మెంట్ ఓట్లు మరో సెగ్మెంట్ లోకి వెళ్తున్నాయన్నారు. ఇతర రాష్ట్రాల వ్యక్తులతో తెలంగాణలో ఓట్లు వేయిస్తున్నారని ఆరోపించారు. మహారాష్ట్ర, కర్ణాటక వ్యక్తుల ఓట్లు తెలంగాణలో నమోదై ఉన్నాయని చెప్పారు ఎమ్మెల్యే రాజాసింగ్. ఎన్నికల కమిషన్ కు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదన్నారు. ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలో ఎక్కువగా దొంగనోట్లు పెరుగుతున్నాయని ఆరోపించారు. హైదరాబాద్ పార్లమెంట్ పరిధిలోని గోశామహల్ సెగ్మెంట్ లో ఓట్లు తగ్గుతున్నాయని, మిగతా సెగ్మెంట్లలో ఓట్లు పెరుగుతున్నాయని చెప్పారు.

## జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా - రాగిడి లక్ష్మారెడ్డి



**కాప్రా, సెప్టెంబర్ 19,(శుభ తెలంగాణ)**జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని కాంగ్రెస్ పార్టీ ఉప్పల్ నియోజకవర్గ నాయకులు రాగిడి లక్ష్మారెడ్డి అన్నారు. మంగళవారం ఏఎస్ రావునగర్ డివిజన్ టిఎస్ఐఐసి కాలనీలోని కాప్రా ప్రెస్ క్లబ్ కార్యాలయం అభివృద్ధి కోసం లక్ష్మా రెడ్డి ప్రెస్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులకు రూ. లక్ష చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా లక్ష్మా రెడ్డి మాట్లాడుతూ సమాజంలో జర్నలిస్టుల బాధ్యత కీలకమని గుర్తు చేశారు. గతంలో ఇచ్చిన మాట ప్రకారం ప్రెస్ క్లబ్ అభివృద్ధికి తన వంతు సహకారం అందిస్తున్నానని చెప్పారు. భవిష్యత్తులో కూడా ప్రెస్ క్లబ్ కు తన సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బి. రాఘవరెడ్డి కొత్త అంజిరెడ్డి, పత్తి కుమార్, సందీప్ గౌడ్, నరసింహారెడ్డి జర్నలిస్ట్ యూనియన్ ప్రతినిధులు మోతే వెంకటరెడ్డి, మెరుగు చంద్రమోహన్, శనిగరం అశోక్, గడ్డమీద బాలరాజు, లక్కిడి బాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మహిళా రిజర్వేషన్ బిల్లు మాదే

- మొదటి పేజి తరువాయి
మరోవైపు ఈ బిల్లుపై కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ నాయకురాలు సోనియాగాంధీ మాట్లాడుతూ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. మహిళా రిజర్వేషన్ బిల్లు తమదేనని ఆమె అన్నారు. మహిళల రిజర్వేషన్ల కోసం కాంగ్రెస్ ఎప్పటి నుంచో పట్టుబడుతోందని చెప్పారు. మహిళా రిజర్వేషన్లు తమ కల అని అన్నారు. కాంగ్రెస్ సీనియర్ నేత జైరామ్ రమేశ్ స్పందిస్తూ... ఈ బిల్లుకు కేంద్ర కేబినెట్ ఆమోదం తెలపడాన్ని స్వాగతిస్తున్నామని చెప్పారు. పార్లమెంటులో ప్రవేశపెట్టే బిల్లులో ఉన్న వివరాల కోసం వేచి చూస్తున్నామని తెలిపారు. బిల్లును సీక్రెట్ గా రూపొందించకుండా... ప్రత్యేక పార్లమెంటు సమావేశాలకు ముందే అఖిలపక్ష సమావేశాన్ని ఏర్పాటు చేసి, అందరితో చర్చించి ఉంటే బాగుండేదని అన్నారు.

# ఐదు రోజుల్లో దేశం విడిచి వెళ్లాలి

ఖలిస్థాన్ టైగర్ ఫోర్స్ నేత హర్దీప్ సింగ్ నిజ్జర్ హత్య వెనుక భారత్ హస్తముందని కెనడా ఆరోపించడంతో పాటు తమ దేశంలోని భారత దౌత్యవేత్తపై బహిష్కరణ వేటు వేసింది. దీనిని భారత్ తీవ్రంగా పరిగణించింది. ఈ చర్యను ఖండించిన భారత్... కెనడాకు బదులిచ్చింది. భారత్‌లోని కెనడా దౌత్యవేత్తను బహిష్కరిస్తున్నట్లు మన విదేశాంగ శాఖ వెల్లడించింది. భారత్‌కు కెనడా హైకమిషనర్ అయిన కామెరూన్ మెక్‌కేకు విదేశాంగ శాఖ సమన్లు జారీ చేసింది. ఢిల్లీలోని సౌత్ బ్లాక్‌లోని విదేశాంగ శాఖ కార్యాలయానికి కామెరూన్ ఈ రోజు ఉదయం చేరుకున్నారు. ఈ సందర్భంగా దౌత్యవేత్తను బహిష్కరిస్తున్న విషయాన్ని ప్రభుత్వం వెల్లడించింది. ఐదు రోజుల్లో దౌత్యవేత్త దేశాన్ని విడిచి వెళ్లాలని స్పష్టం చేసింది. భారత అంతర్గత వ్యవహారాల్లో కెనడా దౌత్యవేత్తల జోక్యం, భారత వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్న కారణంగా బహిష్కరించినట్లు తెలిపింది. ఈ అంశంపై విలేకరులతో మాట్లాడేందుకు కామెరూన్ నిరాకరించారు.

# తెలంగాణలో ముస్లింలు సేఫ్ గా ఉన్నారు

ఎంఐఎం పార్టీ అధినేత అసదుద్దీన్ ఒవైసీ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. తెలంగాణలో ముస్లింలు సురక్షితంగా ఉన్నారని స్పష్టం చేశారు. కర్ణాటకలో బీజేపీ అధికార పీఠంపై ఉన్నప్పుడు దారుణ పరిస్థితులు నెలకొన్నాయని తెలిపారు. కర్ణాటకతో పోల్చితే తెలంగాణలో పరిస్థితి చాలా మెరుగ్గా ఉందని అన్నారు. సీఎం కేసీఆర్ సుపరిపాలనలో శాంతిభద్రతలకు లోటు లేదని, రాష్ట్రంలో ఎటువంటి దాడి ఘటనలు లేవని అన్నారు. ఇక, థర్డ్ ఫ్రంట్ కు కేసీఆర్ నాయకత్వం వహిస్తే బాగుంటుందని ఒవైసీ అభిప్రాయపడ్డారు. దేశంలో థర్డ్ ఫ్రంట్ అధికారంలోకి వచ్చేందుకు గట్టి అవకాశాలు ఉన్నాయని తెలిపారు. కేసీఆర్, మాయావతి ఏ కూటమిలో లేరని స్పష్టం చేశారు. తెలంగాణలో బీజేపీ బండికి పంక్చర్ అయిందని, కాస్తో కూస్తో ఉన్న గాలిని ప్రజలు పూర్తిగా తీసేశారని ఒవైసీ వ్యంగ్యం ప్రదర్శించారు. దళితులు, ఓబీసీల రిజర్వేషన్లు పెంచాలంటున్న కాంగ్రెస్ పార్టీ... ముస్లిం రిజర్వేషన్లపైనా తన అభిప్రాయం చెబితే బాగుంటుందని ఒవైసీ పేర్కొన్నారు.

## హుస్సేన్ సాగర్ ఒడ్డున అందుబాటులోకి
# మరో పర్యాటక ప్రాంతం

హైదరాబాద్‌లో హుస్సేన్ సాగర్ ఒడ్డున మరో పర్యాటక ప్రాంతం అందుబాటులోకి రానుందని ఐటీ, పర్యాటక శాఖ మంత్రి కేటీఆర్ తెలిపారు. హైదరాబాద్ మెట్రో డెవలప్మెంట్ అథారిటీ (హెచ్ఎండీఏ) జలవిహార్ పక్కన 10 ఎకరాల విస్తీర్ణంలో సుందరమైన లేక్ ఫ్రంట్ పార్క్ ను అభివృద్ధి చేసిందన్నారు. మరికొన్ని రోజుల్లోనే దీన్ని ప్రారంభిస్తామన్నారు. ప్రతి ఒక్కరూ ఈ పార్క్‌కు వచ్చి ఇక్కడ ప్రత్యేక ఆకర్షణగా నిలవనున్న బోర్డ్‌వాక్‌ను ఆస్వాదిస్తారని అన్నారు. సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దిన పార్క్ వీడియోతో పాటు పగలు, రాత్రి తీసిన ఫొటోలను ట్విట్టర్ (ఎక్స్)లో షేర్ చేశారు. కాగా, పురపాలక శాఖ మార్గనిర్దేశంలో హెచ్ఎండీఏ, జీహెచ్ఎంసీ హైదరాబాద్ తో పాటు నగరం చుట్టుపక్కల ప్రాంతాల్లో పార్కులు, అర్బన్ ఫారెస్ట్‌లు, వాకింగ్ ట్రాక్‌లు అభివృద్ధి చేసి ప్రజలకు అందుబాటులోకి తెస్తున్నాయి.

# ఇది దేశంలోని ప్రతి ఒక్క మహిళ విజయం

- మొదటి పేజి తరువాయి
ఈ సందర్భంగా మన దేశ పౌరులందరికీ నా శుభాకాంక్షలు తెలియజేస్తున్నా. లోక్‌సభలో అధికార పార్టీకి స్పష్టమైన మెజారిటీ ఉన్నందున ఈ బిల్లు ఆమోదం ఎలాంటి అడ్డంకులు లేకుండా సాఫీగా జరగాలి. మహిళా రిజ్వేషన్ బిల్లు విషయంలో బీజేపీ తమ 2014, 2019 ఎన్నికల మేనిఫెస్టోలో చేర్చింది. దీన్ని నిలబెట్టుకునేందుకు కేవలం రాజకీయ సంకల్పం ఒక్కటే సరిపోదు. ఏదేమైనా ఇప్పుడు దేశంలోని మహిళలు రాజకీయాల్లో కేంద్ర దశకు చేరుకోవలసిన సమయం ఆసన్నమైంది. ఇది మన ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేయడంలో, ద్విగుణీకృతం చేయడంలో కొత్త అధ్యాయానికి నాంది పలికింది' అని కవిత ట్వీట్ చేశారు.

# ఓపెన్ టెన్త్, ఇంటర్ అడ్మిషన్లు గడువు కేవలం రెండు రోజుల మాత్రమె.

**చివరి తేది సెప్టెంబర్ 21తో ముగియనున్న అడ్మిషన్లు ప్రక్రియ**
**ఒకే ఏడాది లో ఇంటర్ పూర్తి**
**14 సంవత్సరలు నిండినవారు పది రాసుకునే చాన్స్**
**లక్ష్య డిస్టెన్స్ ఎడ్యుకేషన్ అకాడమీ కోఆర్డినేటర్ అనంతుల సతీష్...**



ఓపెన్ టెన్త్ ఇంటర్ ప్రవేశాలు
తెలంగాణ సార్వత్రిక విద్యాపీఠం 2023 -24 విద్య సంవత్సరానికి సంబంధించి అడ్మిషన్ల స్వీకరిస్తున్నట్లు. లక్ష్యడిస్టెన్స్ అకాడమీ కోఆర్డినేటర్ అనంతుల సతీష్ ఒక ప్రకటనలో తెలిపారు వారు మట్లాడుతు దూర విద్య తో ఉద్యోగ ఉపాధి అవకాశాలకు దగ్గర కావాలని అన్నారు. 2023-24 విద్యా సంవత్సరానికి గాను ఓపెన్ టెన్త్ ఇంటర్ ప్రవేశాల ఆయన మాట్లాడారు. 14 సంవత్సరాలు నిండిన వారు చదవడం రాయడం వస్తే పదవ తరగతి పరీక్ష రాసుకునే అవకాశం ఉందని, అదేవిధంగా ఇంటర్ ను ఒకే సంవత్సరంలో పూర్తి చేయవచ్చని తెలిపారు. పలు కారణాలతో చదువు మధ్యలో నిలిపివేసిన వారు ఈ సదుపాయాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. చిరుద్యోగులు మహిళలు ప్రజా ప్రతినిధులు ఓపెన్ కోర్సుల ద్వారా అర్హతలను పెంచుకోవచ్చని సూచించారు. అదేవిదంగా గ్రూపులు ఎంపీసీ, బీఐపీసీ,సైన్స్ ఆర్ట్స్ గ్రూపుల ద్వారా ఆయా గ్రూప్ లలో చెరవొచని అన్నారు అదేవిధంగా ఈ సర్టిఫికేట్ ద్వారా పై చదువులకి మరియు ప్రభుత్వ ప్రమోషన్స్ ఈ సర్ఫికేటే ఉపయగపడుతుంది అని. ఈనెల 21వ తేదీ అడ్మిషన్లకు చివరి రోజుని పూర్తి వివరాలకు లక్ష్య డిస్టెన్స్ అకాడమీ నయా నగర్ బ్రిలియంట్ స్కూల్ పక్కన సెల్ నెంబర్ 9542107771,
7981528312 ను సంప్రదించాలని కోరారు.

# విద్యార్థి చదువుకు బండారి లక్ష్మారెడ్డి ఆర్థిక సహాయం..

హెచ్ బి కాలనీ, సెప్టెంబర్ 19,(శుభ తెలంగాణ) మీర్ పేట్ డివిజన్ హెచ్ బి కాలనీ కి చెందిన అనిల్ కుమార్ - సరిత ల కుమార్తె ప్రవళిక సెయింట్.జాన్స్ పీజీ కళాశాలలో ఎంబీఏ మొదటి సంవత్సరం చదువుతుంది.ఫీజు కట్టలేక ఇబ్బంది పడుతున్నారు.
విషయం తెలుసుకున్న ఉప్పల్ నియోజకవర్గ బీ ఆర్ ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి సైనిక్ పూరి లోని తన కార్యాలయంలో ఆర్థిక సహాయాన్ని అందించడం జరిగింది.ఈ సంధర్బంగా ఆయన మాట్లాడుతూ ఉప్పల్ నియోజకవర్గ పరిధిలోని చాలా మంది విద్యార్థులకు బి ఎల్ ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది.అని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో మీర్ పేట్ హెచ్ బి కాలనీ డివిజన్ కార్పొరేటర్ ప్రభుదాస్,మాజీ కార్పొరేటర్ శ్రీనివాస్ రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు గుమ్మడి జంపాల్ రెడ్డి,దూసరి నవీన్ గౌడ్,శేఖర్ తదితరులు పాల్గొన్నారు.



## అంగన్వాడి ఉద్యోగుల సమ్మెకు మద్దతు తెలిపిన కాంగ్రెస్ నాయకులు



**శుభ తెలంగాణ :**రాయికోడ్ మండల తహసిల్దార్ కార్యాలయం ఎదుట అంగన్వాడి టీచర్స్ ఆయా ఉద్యోగుల సమ్మె తొమ్మిది రోజుల కొనసాగుతుండడంతో మంగళవారం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, ఎంపీటీసీలు సర్పంచులు యూత్ అధ్యక్షులు మద్దతు తెలపడం జరిగింది కాంగ్రెస్ అధ్యక్షులు బాలాజీ మాట్లాడుతూ అంగన్వాడి ఆయా ఉద్యోగులకు సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని, కనీస వేతనం 26,000 చెల్లించాలని, అంగన్వాడి ఉద్యోగులకు ప్రభుత్వ ఉద్యోగులుగా క్రమబద్ధీకరించాలని వారు చేస్తున్నటువంటి డిమాండ్లు వెంటనే పరిష్కరించాలని అంగన్వాడి ఉద్యోగులకు మద్దతు తెలపడం జరిగింది, కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బాలాజీ నర్సింలు, యూత్ అధ్యక్షులు అవుసలి ప్రభాకర్, మహంకాళి, సతీష్ కుమార్, భాషిత్ పటేల్, పండరి, మారుతిరావు, కాంగ్రెస్ కార్యకర్తలు మద్దతు తెలిపారు,

## ఘనంగా పూజలు నిర్వహించిన కచ్చిరు అడ్డా ఫ్రెండ్స్ యూత్ సభ్యులు

- ప్రత్యేక పూజలు నిర్వహించిన కచ్చిరు అడ్డా యూత్ సభ్యులు



**శుభ తెలంగాణ :** వినాయక చవితి పండుగ అంటేనే అందరిలో ఉత్సాహం. భారీ విగ్రహాలు.. వీధి వీధినా మండపాలు.. ఆకర్షణీయమైన సెట్టింగులు.. ఉదయం నుంచి విశేష పూజలు, భక్తుల దర్శనాలతో అర్ధరాత్రి వరకు సందడే సందడి. విఘ్నాలు తొలగించే వినాయకుడు గణపతి నవరాత్రులను పురస్కరించుకుని మద్దిరాల మండలం రెడ్డిగూడెం గ్రామంలోని కచ్చిరు అడ్డా ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో మంగళవారం గణనాథుడు రెండవ రోజు పూజలో భాగంగా కచ్చిరు అడ్డా యూత్ సభ్యులు పూజలో గణేశుడి ప్రాణ ప్రతిష్ఠ, కలశ పూజలు నిర్వహించారు.పూజా అనంతరం ఏకదంతుడి ఆశీర్వాదంతో ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు.విఘ్నాలకు అధిపతి వినాయకుడని, ఏ కార్యక్రమం చేపట్టినా తొలిపూజ అందుకునేది గణనాథుడేనని పేర్కొన్నారు. గణేశ్ నవరాత్రులను ప్రజలు సంతోషంగా జరుపుకోవాలి. ఈ కార్యక్రమంలో కటకం సందీప్,అంకటి ప్రభాకర్,మేకల అరుణ్, దగ్గుల రమేష్,పయ్యాల యాదగిరి,దగ్గుల వినోద్,వల్లపు రమేష్,అంకటి రాకేష్, దగ్గల ఉమేష్, గుండాల ఉమామధు,సోము,దగ్గల ప్రదీప్, సతీవిక్,సన్నీ, తీగల అరవింద్,తదితరులు పాల్గొన్నారు

## అబద్ధపు మోసపూరిత పథకాలతో బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రజలను మోసం చేస్తుంది..

- డోర్నకల్ కాంగ్రెస్ పార్టీ పట్టణ మాజీ అధ్యక్షులు భూక్యా తారాచంద్.



**శుభ తెలంగాణ :**బిఆర్ఎస్ మోసపూరిత మాటలు నమ్మి ప్రజలు మోసం అయ్యారని డోర్నకల్ కాంగ్రెస్ పార్టీ మాజీ పట్టణ అధ్యక్షులు భూక్య తారాచంద్ అన్నారు. దళిత బంధు పేరిట దళితులందరికి పది లక్షలు ఇస్తాము అని చెప్పి ఇప్పుడు ఒక దగ్గర 10 లక్షలకు నలుగురు ఒక్కొక్క దగ్గర పది లక్షలకు పది మంది చొప్పున వాళ్లకు అనుకూలంగా ఉండేటట్టు విభజిస్తున్నారు అని అన్నారు. ఇచ్చిన హామీల్లో కొన్ని కమిషన్లు తీసుకుని ప్రజలకి ఇచ్చారు తప్ప ప్రశాంతంగా ఏ ఒక్క పథకం ప్రజలకు చేరలేదు అని అన్నారు. అప్పట్లో కాంగ్రెస్ ప్రభుత్వం ఏం చెప్పిందో అదే చేసింది తప్ప ఎవరికి ఇబ్బంది మోసం చేయలేదని అన్నారు. ఇప్పటికైనా పథకాలన్నీ ప్రజల్లోకి క్షేమంగా చేరే విధంగా చేయాలి లేని ఎడల అందరిని ఏకం చేసి పెద్ద ఎత్తున ధర్నాలు,రాస్తారోకోలు చేస్తాం అని హెచ్చరించారు.



**శుభ తెలంగాణ :**అంగన్వాడి టీచర్లు ఆయల నిరవధిక సమ్మె రైకోడ్ మండలంలో 9 రోజులు కొనసాగుతున్న వాళ్ల సమస్యలు పరిష్కారం కానందున కాంగ్రెస్ పార్టీ సర్పంచులు ఎంపీటీసీలు యూత్ అధ్యక్షులు మద్దతు తెలపడం జరిగింది మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బాలాజీ నర్సింలు యూత్ అధ్యక్షులు ప్రభాకర్ మరియు మహంకాళి సతీష్ భాషిత్ పటేల్ పండరి మారుతీ రావు కాశీనాథ్ శ్రీను రాజు సంజీవులు పాల్గొనడం జరిగింది

## జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా - రాగిడి లక్ష్మారెడ్డి



కాప్రా, సెప్టెంబర్ 19,(శుభ తెలంగాణ)జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని కాంగ్రెస్ పార్టీ ఉప్పల్ నియోజకవర్గ నాయకులు రాగిడి లక్ష్మారెడ్డి అన్నారు. మంగళవారం ఏఎస్ రావునగర్ డివిజన్ టిఎస్ఐఐసి కాలనీలోని కాప్రా ప్రెస్ క్లబ్ కార్యాలయం అభివృద్ధి కోసం లక్ష్మా రెడ్డి ప్రెస్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులకు రూ. లక్ష చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా లక్ష్మా రెడ్డి మాట్లాడుతూ సమాజంలో జర్నలిస్టుల బాధ్యత కీలకమని గుర్తు చేశారు.గతంలో ఇచ్చిన మాట ప్రకారం ప్రెస్ క్లబ్ అభివృద్ధికి తన వంతు సహకారం అందిస్తున్నానని చెప్పారు.భవిష్యత్తులో కూడా ప్రెస్ క్లబ్ కు తన సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బి. రాఘవరెడ్డి కొత్త అంజిరెడ్డి,పత్తి కుమార్,సందీప్ గౌడ్, నరసింహారెడ్డి జర్నలిస్ట్ యూనియన్ ప్రతినిధులు మోతే వెంకటరెడ్డి, మెరుగు చంద్రమోహన్, శనిగరం అశోక్,గడ్డమీద బాలరాజు,లక్కిడి బాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మీ ఇంటి వద్దే గణేష్ నవరాత్రి పూజ ప్రసాదం



**శుభ తెలంగాణ :** సికింద్రాబాద్ గణేష్ టెంపుల్లో ఆలయ అర్చకులు భక్తుని తరపున సేవ (పూజ) అందించి, స్పీడ్ పోస్ట్ ద్వారా భక్తుడికి ప్రసాదాన్ని అందజేస్తారు.భక్తునికి భగవంతునికి మధ్యవారధి - స్పీడ్ పోస్ట్,ఏదైనా పోస్టాఫీసు నుండి భక్తులు క్రింది సేవను పొందవచ్చు,మహన్యాసపూర్వక రుద్రాభిషేకం 18.09.2023 ను%శీ%డి 28.09.2023,రూ'420/-, సహస్ర మోదక గణపతి హెూమం 18.09.2023 ను%శీ%డి 28.09.2023 రూ '636/-, కళ్యాణం (సిద్ధి బుద్ధి సామెత గణపతి కళ్యాణం ) మాత్రమే 22-09-2023, రూ ' 636,దుర్వార్చన 18.09.2023 ను%శీ%డి 28.09.2022- 236,లక్ష బిల్వార్చన (ఓన్లీ ఆన్ 24-09-2023) రూ ' 336,సత్య గణపతి వ్రతం (ఓన్లీ ఆన్ 26-09-2023)రూ ' 636/- సర్పదోష నివారణ అభిషేకం / కాలసర్ప దోష నివారణ అభిషేకం రూ' 420/-,18.09.2023 ను%శీ%డి 28.09.2023 మరిన్ని వివరాలకు మీ దగ్గరలోని పోస్ట్ ఆఫీస్ ని సంప్రదించండి అని ఒక ప్రకటనలో తెలియజేశారు.

## వాడవాడలా పూజలు అందుకుంటున్న గణనాథుడు



ప్రత్యేక పూజలు నిర్వహించిన గుండె ప్రసన్నరాణి రాఘవేందర్

**శుభ తెలంగాణ :**వినాయక చవితి పండుగ అంటేనే అందరిలో ఉత్సాహం. భారీ విగ్రహాలు.. వీధి వీధినా మండపాలు.. ఆకర్షణీయమైన సెట్టింగులు.. ఉదయం నుంచి విశేష పూజలు, భక్తుల దర్శనాలతో అర్ధరాత్రి వరకు సందడే సందడి. విఘ్నాలు తొలగించే వినాయకుడు గణపతి నవరాత్రులను పురస్కరించుకుని యాచారం మండలం నందివనపర్తి గ్రామంలోని అమ్మోరు తోట కాలనీలో మంగళవారం గణనాథుడు రెండవ రోజు పూజలో భాగంగా గుండె ప్రసన్న రాణి %ు% రాఘవేందర్ కుటుంబ సభ్యులతో కలిసి గణేశుడి ప్రాణ ప్రతిష్ఠ, కలశ పూజలు నిర్వహించారు.పూజా అనంతరం ఏకదంతుడి ఆశీర్వాదంతో ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు.విఘ్నాలకు అధిపతి వినాయకుడని, ఏ కార్యక్రమం చేపట్టినా తొలిపూజ అందుకునేది గణనాథుడేనని పేర్కొన్నారు. గణేశ్ నవరాత్రులను ప్రజలు సంతోషంగా జరుపుకోవాలి.

## కాంగ్రెస్ నుండి బీఆర్ఎస్ లో భారీ చేరికలు..



**శుభ తెలంగాణ :**ఇబ్రహీంపట్నం మండలంలోని దండుమైలారం గ్రామం నుండి 200 మంది కాంగ్రెస్ పార్టీకి సంబంధించిన నాయకులు, కార్యకర్తలు, యువకులు నియజకవర్గంలో జరిగే అభివృద్ధికి ఆకర్షితులై భారత రాష్ట్ర సమితి పార్టీలో పార్టీ జిల్లా అధ్యక్షులు, ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి సమక్షంలో గ్రామ శాఖ ఆధ్వర్యంలో చేరారు. ఈ మేరకు ఎమ్మెల్యే వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. తెలంగాణ ప్రభుత్వం కేసీఆర్ ప్రభుత్వం చేసే అభివృద్ధిని చూసి నేడు పార్టీలో చేరిన వారిలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మరాఠీ రాములు, మాజీ వార్డు మెంబర్ ధర్నామోని ధనలక్ష్మీ జంగయ్య, కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు బీర్ల వినోద్ కురుమ, బీర్ల వెంకటేష్, బీర్ల అరుణ్ కుమార్, నిట్టు రవితేజ, బీర్ల మహేష్, బీర్ల కార్తీక్ రావుల మధు, నిట్టు నర్సింహ,కుండే బిరప్ప, తుంకోజి విశ్వనాథ్, బీర్ల రాఘవేంద్ర, బీర్ల సిద్ధు,తుంకోజు మహేష్, దొప్ప రామ కృష్ణ,బీర్ల భారత్, బీర్ల అజయ్, రాసురి భారత్, రావుల శివ ధర్నామోని చంద్రశేఖర్, నాయు బ్రాహ్మణ సంగం నాయకులు దసది భిక్షపతి, అంజయ్య, ఆకుల రమేష్, జగన్నాథ్ పార్టీ లోకి ఎమ్మెల్యే సమావేశంలో చేరారు.ఈ కార్యక్రమంలో దండుమైలారం సర్పంచ్ రవనమోని మల్లీశ్వరి జంగయ్య, గ్రామ అధ్యక్షుడు మంగ ఐలేష్ తదితర నాయకులు పాల్గొన్నారు.

## ఆపదలో ఉన్న పేద కుటుంబాలకు కాంగ్రెస్ పార్టీ అండ

- జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి ఉప్పల భాస్కర్
- మృతుని కుటుంబానికి పరామర్శ ఆర్థిక సాయం



**శుభ తెలంగాణ :**ఆపదలో ఉన్న పేద కుటుంబాలకు కాంగ్రెస్ పార్టీ అండగా నిలుస్తుందని జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి ఉప్పల భాస్కర్ అన్నారు. మండల పరిధిలోని మొగుళ్ళ వంపుకు చెందిన వైపాక యాదయ్య మరణించారు. విషయం తెలుసుకున్న ఉప్పల భాస్కర్ మృతుని కుటుంబాన్ని సందర్శించి పరామర్శించారు. అనంతరం కుటుంబానికి ఆదరణగా ఉండేలా కుటుంబీకులకు రూ. ఐదు వేల ఆర్థిక సాయం అందజేశారు. యాదయ్య మృతి కుటుంబానికి తీరని లోటని కుటుంబం పెద్దదిక్కును కోల్పోవడం విచారకరమని అన్నారు. భవిష్యత్తులో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కుటుంబానికి ఆర్థిక తోడ్పాటు అందజేసి ఆదుకుంటామని భాస్కర్ అన్నారు. కార్యక్రమంలో రెడ్డి వెంకట్ రెడ్డి ,రాజిరెడ్డి, పాశం జయప్రకాష్ ,నాయిని రాఘవరెడ్డి ఇతరులు ఉన్నారు.

## ఆరు వందల హామీలిచ్చినా ప్రజలు కాంగ్రెస్ పార్టీని నమ్మరు

- జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సత్తు వెంకటరమణారెడ్డి



**శుభ తెలంగాణ :**తెలంగాణ ప్రజలను ఆరు దశాబ్దాలుగా మోసం చేసింది కాంగ్రెస్ పార్టీ అని 6 హామీలు కాదు 600 హామీలు ఇచ్చినా ప్రజలు కాంగ్రెస్ పార్టీని నమ్మే పరిస్థితిలో లేరని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సత్తు వెంకట రమణారెడ్డి అన్నారు. మంగళవారం ఇబ్రహీంపట్నంలో ఆయన మాట్లాడుతూ.. తుక్కుగూడ బహిరంగ సభలో కాంగ్రెస్ పార్టీ అధినేత్రి సోనియా గాంధీ ప్రజలకు ఇచ్చిన ఆరు హామీల పేరిట ఇచ్చిన మాట ఒట్టి బూటకపు మాటలేనని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు రూ. 200ల పింఛను ఇచ్చి నేడు నాలుగు వేలు ఇస్తామని ప్రగల్బాలు పలికితే నమ్మేందుకు ప్రజలు అమాయకులు కాదని అన్నారు. కాంగ్రెస్ పార్టీ పొద్దున మూడు గంటలు, రాత్రి మూడు గంటలు కరెంటు ఇచ్చిన సంగతి ప్రజలు ఇంకా మరిచిపోలేదని మళ్లీ వాళ్ల చేతికి పగ్గాలు అప్పగిస్తే కరెంటు పరిస్థితి ఎలా ఉంటుందో ప్రజలకు బాగా తెలుసన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులకు తాము చెప్పే మాటల పట్ల విశ్వాసం ఉంటే వారి రాష్ట్రాల్లో ఇప్పుడు ఇస్తున్న కరెంటు, పింఛన్లపై బహిరంగంగా వివరణ ఇవ్వాలని అన్నారు. జాతీయ పార్టీగా చెప్పుకునే కాంగ్రెస్ పార్టీకి ఒక విధానం అంటూ లేదని ఏ రోటి కాడ ఆ పాట పాడడం, ఏరు దాటాకా తెప్ప తగలేయడం అలవాటుగా మారిందని దుయ్యబట్టారు. తెలంగాణను బలవంతంగా ఆంధ్రప్రదేశ్లో కలిపింది కాంగ్రెస్ పార్టీ అని వందలాది మంది ఉద్యమకారుల చావులకు కాంగ్రెస్ పార్టీ కారణం అన్నారు. అందుకే రేవంత్ రెడ్డి సోనియాగాంధీని బలిదేవతగా అభివర్ణించారని ఆయన గుర్తు చేశారు. తొమ్మిదిన్నర ఏళ్ల కేసీఆర్ పాలనలో తెలంగాణ దేశంలోనే నెంబర్ వన్ రాష్ట్రంగా అభివృద్ధి చెందుతుందని అభివృద్ధి, సంక్షేమం సమపాళ్లలో మేళవింపజేస్తు బిఆర్ఎస్ ప్రభుత్వం జనరంజకమైన పాలన కొనసాగిస్తుందని అన్నారు. వచ్చే ఎన్నికలలో బిఆర్ఎస్ పార్టీ జిల్లాలోని అన్ని స్థానాలను గెలుచుకుంటుందని మరో 20 ఏళు బిఆర్ఎస్ ప్రభుత్వం కొనసాగనుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

# కర్ణాటకలో అమలు చేయని హామీలు తెలంగాణలో కాంగ్రెస్ ళ్లు చేస్తారంట

**ఆరోగ్యం శాఖ మంత్రి హరీశ్ రావు**
**70ఏళ్ళల్ల కాంగ్రెస్ వాళ్లు తాగు నీళ్ళు ఇవ్వలేదు**
**తండలకు నీళ్ళు ఇచ్చిన ఘనత సీఎం కెసిఆర్ ది**
**నూతనగా 4 కొత్త మండలాలు ఏర్పాటు చేశాం**
**మాట తప్పని పార్టీ బీఆర్ఎస్**



**శుభ తెలంగాణ :**సంగారెడ్డి జిల్లా నారాయణ్ ఖేడ్ నియోజకవర్గంలో మండల కేంద్రమైన కంగ్టి లో రూ.18.23 కోట్లతో కంగ్టి నుండి కర్ణాటక బార్డర్ వరకు నిర్మించే రోడ్డు కోసం మంగళవారం భూమిపూజ చేసిన మంత్రి హరీశ్ రావు అనంతరం ఏర్పాటు చేసిన సమావేశం లో మంత్రి మాట్లాడుతూ తమ
పక్కనే ఉన్న కర్ణాటకలో కాంగ్రెస్ మాట మార్చింది. గెలిస్తే మహిళలకు ఉచిత బస్ అన్నారు,ఉన్న బస్సులు బంద్ చేశారు.బస్సు కోసం ఎదురుచూసి ప్రవేటు వాహనాలలో ప్రయాణం చేస్తున్నారు.అన్నారు 200 యూనిట్ కరెంట్ ఫ్రీ అని చెప్పి అమాంతం కరెంట్ చార్జీలు పెంచి, ప్రజల నడ్డి విరిచారు.అన్నారు తెలంగాణ లో సీఎం కెసిఆర్ అమలు చేస్తున్న పథకాలు దేశంలో ఎక్కడ అమలు చేయట్లేదని అన్నారు దేశానికే దిక్సూచి తెలంగాణ రాష్టం అని అన్నారు. పక్కన ఉన్న కర్ణాటకలో ఇక్కడ అమలు చేస్తున్న కేసీఆర్ కిట్, రైతు బంధు, రైతు బీమా, కళ్యాణ లక్ష్మి వంటి దళిత బంధు బీసీ బంధు పథకాలులేవు అనిఅన్నారు.కర్ణాటక లో చేయడం చేత కానీ కాంగ్రెస్ వాళ్ళు ఇక్కడికి వచ్చి ఉద్ధరిస్తం అంటున్నారు. రాష్టం లో కాంగ్రెస్ అధికారం వస్తే 6 గ్యారంటీ అమలు కాదు ఆరు నెలలకో సీఎం మారుతారని ఆరు నెలలకో కర్ఫ్యూ ఉంటుందని మంత్రి హరీశ్ రావు ఏద్దేవా చేశారు.కాంగ్రెస్ నమ్మితే కుక్క తోక పట్టుకొని గోదారి ఈదినట్టుఅవుతుందని అన్నారు.
కాంగ్రెస్ అంటేనే జుటా పార్టీ. అధికారంలోకి వస్తే ప్రజలకు మేలు చేకురే సంక్షేమ పతకాలు ప్రవేశ పెడతామంటూ అబద్దపు మాటలు చెపుతు మీముందుకు వస్తున్న జుటకాంగ్రెస్ నాయకులను నమ్మ వద్దంటున్నారు.తండా తండాకు నీళ్ళు ఇచ్చిన ఘనత సీఎం కేసీఆర్ ది ప్రతి గ్రామంలో గల్లీ గల్లీలో బారాన మందం సిసి రోడ్లు వేశాం.అన్నారు నాడు ప్రభుత్వ ఆసుపత్రులు, విద్యా సంస్థలు అన్ని కాంగ్రెస్ వాళ్ళవి పత్వుత్వం వి దివాళా తీశారు.కేసీఅర్ రైతు గౌరవం పెంచాడు అందుకే తెలంగాణలో భూముల రేట్లు ఎక్కువ. కర్ణాటకలో దిక్కు లేదు. కానీ తెలంగాణ వచ్చి చేసేది ఏంలేదు మరో కసారి భూపాల్ రెడ్డి గెలిస్తే బసవేశ్వర ప్రాజెక్ట్ ద్వారా మీ ఇంటి ముందుకు నీళ్ళు తెస్తాం.
70 ఏళ్ళల్ల కాంగ్రెస్ వాళ్లు తాగు నీళ్ళు ఇవ్వలేదు. మేము తాగు మాత్రమే కాదు, సాగు నీళ్ళు తెస్తాం.ఈ కార్యక్రమం లో రాష్ట్ర %ూామీ×ణజ% ఛైర్మెన్ ఎర్రోళ్ల శ్రీనివాస్,జిల్లా ప్రజా పరిషత్ ఛైర్మన్ శ్రీమతి శ్రీ.మంజు శ్రీ జైపాల్ రెడ్డి,స్థానిక ఎంపీపీ సంగీత వెంకట్ రెడ్డి,జెడ్పీటీసీ కోట లలిత ఆంజనేయులు,ఎంపీటీసీ శ్రీకాంత్,సర్పంచ్ మనోహర్,మండల పార్టీ అధ్యక్షుడు గంగారాం,మండల ప్రజాప్రతినిధులు,నాయకులు,వివిధ గ్రామాల ఎంపీటీసీలు,సర్పంచ్లు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## హలో గీతన్న చలో హైదరాబాద్



**శుభ తెలంగాణ :**వలిగొండ మండల కేంద్రంలో కల్లుగీత రాష్ట్ర కమిటీ సభ్యులు మద్దెల రాజయ్య, గాజుల ఆంజనేయులు ఆధ్వర్యంలో వాల్ పోస్టర్ ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కల్లుగీత కార్మికుల సమస్యలపై పోరాటానికి ప్రతి ఒక్క గౌడన్నా ఈ కార్యక్రమానికి రావాలని ప్రతి ఒక్కరికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు పబ్బతి మల్లేశం మండల కార్యదర్శి పల్సం స్వామి పబ్బు స్వామి చెరుకు శివయ్య గౌడ్ పబ్బు ఉపేందర్ పబ్బు శెట్టయ్య కొండూరు అంజయ్య శంకరయ్య పురుషోత్తం నరసింహ లింగయ్య పాల్గొన్నారు.

## అత్తను చీపురుతో చితకబాదిన కోడలు

- వృద్ధురాలు అని చూడకుండా గాయాలయ్యేటట్టు కొట్టిన కోడలు
- కనికరం లేకుండా ప్రవర్తించిన కోడలు పద్మ
- అత్త అన్న మమకారం కూడా లేకుండా పోయింది



**శుభ తెలంగాణ :**అత్త అంటేనే అమ్మ లాగా చూసుకునే ఈ రోజుల్లో నా సొంత అత్తా అని చూడకుండా, భర్తను కన్న అమ్మ అని చూడకుండా చీపురుతో చితకబాదిన సంఘటన భువనగిరి పట్టణ కేంద్రంలో జరిగింది. పూర్తి వివరాల్లోకెళ్తే యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలంలోని కంచనపల్లి గ్రామానికి చెందిన జక్క లక్ష్మమ్మ కు ఇద్దరు కుమారులు భర్త చనిపోవడంతో పెద్ద కుమారుని దగ్గర ఒక నెల చిన్న కుమారుని దగ్గర ఒక నెల ఉండేటట్టు వారు ఒప్పందం చేసుకున్నారు. దీనితో పెద్ద కోడలు పద్మ వద్ద ఉంటుండడంతో తన వద్ద ఉండవద్దని అత్త పై పలుమార్లు చీపురు కట్టతో చితక బాదం జరిగింది. మంగళవారం రోజున కూడా చీపురుతో దారుణంగా కొట్టడంతో తీవ్ర గాయాలయ్యాయి. ఇదంతా ఒక వ్యక్తి వీడియో తీసి సోషల్ మీడియాలో పెట్టడంతో వైరల్ అయింది. సమాచారం తెలుసుకొని చిన్న కోడలు, కొడుకు ఆమెను ఆసుపత్రికి తరలించి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడం జరిగింది. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకొని పోలీసులు దర్యాప్తు చేస్తున్నామన్నారు.రి

## కాంగ్రెస్ పార్టీ విజయ బేరీ సభ - విజయవంతం



**శుభ తెలంగాణ :** 2023 సెప్టెంబర్17ఆదివారం రోజున తుక్కు గూడలో జరిగిన కాంగ్రెస్ పార్టీ విజయ బేరీ సభను విజయవంతం చేసిన తెలంగాణ ప్రజలకు, జవహర్ నగర్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో పి సి సి రాష్ట్ర నాయకులు డాక్టర్ గడ్డం శ్రీనివాస్ మాట్లాడుతూ ధన్యవాదాలు తెలియజేశారు. నీళ్లు,నిధులు,నియామకాలు అనే ప్రజాస్వామిక పునాదుల డిమాండ్ల మీద ఏర్పడ్డ ప్రత్యేక తెలంగాణ రాష్టం ఆ కలలు నెరవేర కుండ కొట్టు మిట్టాడుతున్న సందర్భంలో తెలంగాణ తల్లి సోనియా గాంధీ తో 6 అభయ హస్తల సంక్షేమ పథకాలను విడుదల చేశారు. కాబట్టి అవి నెరవేరాలంటె వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో రాష్ట్రంలో తిరిగి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావటానికి పార్టీ ఎం ఎల్ ఏ అభ్యర్థులను అధిక మెజారిటీతో అత్యధిక స్టానాలను గెలిపించాలని కోరారు. ఈకార్యక్రమంలో, కార్పొరేషన్ ఓబీసీ సెల్ అధ్యక్షుడు గజ్వేల్ శంకర్,వైస్ ప్రెసిడెంట్ సుధాకర్,ప్రధాన కార్యదర్శి కుమార్,వర్కింక్ ప్రెసిడెంట్ రవి తదితరులు పాల్గొన్నారు.

## మట్టి గణపతులతో పర్యవరణ పరిరక్షణ.



**శుభ తెలంగాణ :**రాయికోడ్ మండలం రాష్ట్రీయ బసవదల్ అధ్యక్షులు కర్చల్ దాడువై పవన్ కుమార్ సౌకరి ఆధ్వర్యంలో మట్టి వినాయకుల పంపిణి. కర్చల్ గ్రామంలో సోమవారం పర్వదినం పురస్కరించుకొని రాయికోడ్ మండలం రాష్ట్రీయ బసవదల్ అధ్యక్షులు కర్చల్ పవన్ కుమార్ సౌకరి ఆధ్వర్యంలో వినాయక చవితి సందర్భంగా మట్టి వినాయకుల విగ్రహాలను పంపిణి చేయండి జరిగింది. ఈ సందర్బంగా కర్చల్ గ్రామ వాసులు పవన్ సౌకరి ఆధ్వర్యంలో మట్టి వినాయక విగ్రహాలను పంపిణి చేయడం చాలా సంతోషకరంగా ఉందని తెలియజేసారు. పవన్ సౌకరి మట్టి వినాయక విగ్రహాలను ఉచితంగా బహుకరించినందుకు గ్రామ పెద్దలు ప్రశంసల జల్లులు కురుపించారు.ఇట్టి కార్యక్రమంలో. కర్చల్ గ్రామం రాష్ట్రీయ బసవదల్ గ్రామ అధ్యక్షులు కెల్గి రవి కుమార్. ఉపాధ్యక్షులు మూమెటీ శ్రీశైలం. యువత అధ్యక్షులు గారూపల్లి సోమా శేఖర్. గ్రామ పెద్దలు బాగిలి శివ కుమార్. గంప శ్రీశైలం. గాండ్ల హన్మాండ్లు. కమ్మరి వీరన్న. గాజుల రమేష్. చిన్నలు పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## నియోజకవర్గ ఇన్చార్జి గైఖాంగంమ్ గాంగ్మీ ని మర్యాదపూర్వకంగా కలసిన మర్రి నిరంజన్ రెడ్డి



**శుభ తెలంగాణ :**ఏఐసీసీ ఆదేశాల మేరకు తెలంగాణ రాష్ట్రంలోని ఇబ్రహీంపట్నం నియోజకవర్గం ఇన్చార్జిగా మణిపూర్ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు 7సార్లు ఎమ్మెల్యే గా, 2 సార్లు సిడబ్ల్యూసి మెంబర్ గా, మణిపూర్ మాజీ పీసీసీ అధ్యక్షులు గా, మాజీ హెూం శాఖ మంత్రి గా, డిప్యూటీ సీఎం గా సేవలందించిన గౌ" గైఖా%శీ%గంమ్ గాంగ్మీని నియమించడం జరిగింది. సోమవారం రోజున టిపిసిసి సభ్యులు నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ నాయకులు మర్రి నిరంజన్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు గత 22 సంవత్సరాలుగా ప్రజా ప్రతినిధిగా ఇబ్రహీంపట్నం నియోజకవర్గ ప్రజలకు నిరంతరం సేవలు అందిస్తున్న నన్ను ఇబ్రహీంపట్నం నియోజకవర్గం అసెంబ్లీ స్థానానికి తన అభ్యర్థిత్వాన్ని పరిశీలించాలని కోరారు, గంటకు పైగా జరిగిన సుదీర్ఘ చర్చలో వివిధ అంశాలపై చర్చించారు, ఏఐసిసి ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ఉదయపూర్ డిక్లరేషన్ ప్రకారం యువతకు అవకాశం కల్పించాలన్నారు, చర్చల అనంతరం సానుకూలంగా స్పందించిన గైఖా%శీ%గమ్ గాంగ్మీ యువతకు ప్రాధాన్యత లో తను ముందు ఉంటానని యువతకు అవకాశాల గురించి పరిశీలిస్తున్నామని తెలిపారు.

## రైతు సేవా సహకార సంఘం లిమిటెడ్ 49వ సర్వ సభ్య సమావేశం

- ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి
- రైతు సేవా సహకార సంఘంతో ప్రభుత్వం రైతులకు పెద్దపీట
- దేశంలో రైతులను ఆదుకుంటున్న ఏకైక ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వం



**శుభ తెలంగాణ :**అబ్దుల్లాపూర్ మెట్ మండల ది తుర్కయంజాల్ రైతు సేవా సహకార సంఘం లిమిటెడ్ 49వ సర్వ సభ్య సమావేశం మంగళవారం రోజు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ...రంగారెడ్డి జిల్లాలోనే యంజాల్ రైతు సేవా సంఘము అభివృద్ధి దిశగా ముందుకు సాగుతుంది. జిల్లాలోని 9 సహకార సంఘాలలో మనోహర్ రెడ్డి ఆధ్వర్యంలో అధిక మొత్తంలో నిధులు కేటాయించడం జరిగిందని రాష్ట్రంలోని అతిపెద్ద మార్కెట్ 170 ఎకరాలలో కోహెడలో రాబోతుందని దీనికోసం 17వేల కోట్లతో భూ సేకరణలో జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డీసీసీపీ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు బుయ్యని మనోహర్ రెడ్డి, డీసీసీపీ వైస్ చైర్మన్ కొత్త కుర్మ సత్యయ్య, రైతు సమన్వయ సమితి అధ్యక్షులు వంగేటి లక్ష్మారెడ్డి , ఉపాధ్యక్షులు కొత్త రామ్ రెడ్డి, డైరెక్టర్లు, సీఈఓ రాందాస్, రైతులు, బ్యాంకు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గణనాథుని ప్రత్యేక పూజలో పాల్గొన్న గాలి సంపత్ యాదవ్

దమ్మాయిగూడ మున్సిపాలిటీ భవాని నగర్ లో



**శుభ తెలంగాణ :**మేడ్చల్ నియోజకవర్గం దమ్మాయిగూడ మున్సిపాలిటీ భవానినగర్ కాలనీ వాసుల ఆహ్వానం మేరకు భవాని నగర్ కాలనిలో ఘనంగా ఘననాథుని ప్రత్యేక పూజలో పాల్గొన్న గాలి సవితాసంపత్ దంపతులు. ఈ సందర్భంగా గాలి సంపత్ యాదవ్ మాట్లాడుతు సకల విఘ్నాలను తొలగించే విఘ్నేశ్వరుడి ఆశీస్సులు మీకు ఎల్లవేళలా ఉండాలని, మీరు చేసే ప్రతి కార్యంలో విజయం సిద్ధించాలని ఆశిస్తూ,భవానినగర్ కాలనీ వాసులకు,మేడ్చల్ నియోజకవర్గ ప్రజలందరికి మరియు రాష్ట్ర ప్రజలకు వినాయక చవితి శుభాకాంక్షలు తెలియజేస్తూబిమట్టి గణపతినే పూజిద్దాం! పర్యావరణాన్ని కాపాడుదాం!!అనీ ప్రతిఒక్కరికి తెలియజేయడం జరిగింది. ఘననాథుని మొదటి రోజు పూజ కార్యక్రమంలో భవానినగర్ కాలనీ వాసులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

## అడ్డమీది కార్మికులు పేద వాళ్ళు కాదా,ఒక్కరికి కూడా డబల్ బెడ్రూం ఎందుకు ఇవ్వలేదు.

**సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి ఉమా మహేష్.**

**శుభ తెలంగాణ :**ఎన్నికల సమయంలో దరఖాస్తు చేసుకున్న వారందరికి డబల్ బెడ్రూం ఇస్తామని హామీ ఇచ్చి అన్ని నియోజకవర్గాల్లో లక్షలాది మంది నుండి వంద రూపాయల వసూలు చేసి దరఖాస్తులు తీసుకున్న ప్రభుత్వం, వారికి ఒకరోజు పని లేకుండా చేసి ధ్రువీకరణ పత్రాల కోసం వందలాది రూపాయలు కట్టించి లబ్ది పొందిన ప్రభుత్వం,నేడు నియోజకవర్గానికి కేవలం 5000 మందికి ఇస్తామంటే మిగితావాళ్ళందరిని మోసం చేసినట్లేనని కావున డబల్ బెడ్రూం ఇయ్యలేని పరిస్థితిలో కనీసం 60 గజాల స్థలమైన ఇవ్వాలని దాని కోసం సీపీఐ గా నిరంతరం పోరాటం చేస్తుందని నేడు శ్రీనివాస్ నగర్,షాపూర్ నగర్ భవన నిర్మాణ కార్మికుల అడ్డా వద్ద జరిగిన నిరసన కార్యక్రమాల్లో సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి ఉమా మహేష్ పాల్గొని మాట్లాడటం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నియోజకవర్గ లోని జగతగిరిగుట్ట,షాపూర్ నగర్,శ్రీనివాస్ నగర్, ప్రగతినగర్,ఐడీపీఎల్ అడ్డాల వద్ద పనిచేస్తున్న వేలాదిమంది భవన నిర్మాణ కార్మికులు పేద ప్రజలని,వారికి స్వంత ఇండ్లు లేక కిరాయి నెట్టుకుంటు,పని దొరకని రోజున పస్తులు ఉండే కార్మికులని డబల్ బెడ్రూంలు పొందడానికి సర్వ హక్కులు ఉన్న వారని కానీ వారికి ఎవరికి కూడా డబల్ బెడ్రూం రాకపోవడం ఈ ప్రభుత్వానికి కార్మికులపై ఉన్న ప్రేమ తెలియచేస్తుందని ఎద్దేవా చేశారు., ఎన్నికల సమయంలో ప్రచారం కోసం,పార్టీ కార్యక్రమాల జయప్రదం కోసం భవన నిర్మాణ కార్మికుల దగ్గరకు వచ్చే అధికార పార్టీ నాయకులు వారికి డబల్ బెడ్రూం ఇప్పించడం కోసం అడగకపోవడం చూస్తుంటే వారు పేద ప్రజల కోసం కాకుండా తమ స్వలాభం కోసం మాత్రమే పనిచేస్తున్నారని కావున కార్మికులు అలాంటి నాయకుల కు తగిన బుద్ధి చెప్పాలని అన్నారు. కబ్జాదారులకు పదుల ఎకరాలు అప్పనంగా అప్పచెప్పే అధికారులు, ప్రజాప్రతినిధులు పేదలు గుడిసెలు వేసుకుంటే తొలగించారని ఇప్పటికైనా గత 9 సంవత్సరాలుగా తమకు డబల్ బెడ్రూం వస్తుందనే ఆశతో ఉన్న భవన నిర్మాణ కార్మికులకు డబల్ బెడ్రూంలైనా ఇవ్వాలని లేకపోతే ప్రభుత్వమే 60 గజాల స్థలం ఇవ్వాలని డిమాండ్ చేశారు. రానున్న రోజులో ప్రజల్లో చైతన్యం తీసుకువచ్చి స్థలం దక్కేంత వరకు పోరాటం చేస్తామని ,పోరాటాలకు ప్రజలు కూడా సిద్ధం కావాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు స్వామి, మండల కోశాధికారి సదానంద్,సీపీఐ నాయకులు శ్రీనివాస్, సాయిలు,ప్రభాకర్, భవన నిర్మాణ కార్మికులు
యూసుఫ్,రాకేష్,హనుమంతు,పాపయ్య,కుమార్,వెంకటేశ్వర రావు, మల్లమ్మ,సుక్కు, విమల చంద్రమ్మ, పాల్గొన్నారు.

## గణేష్ పూజ కార్యక్రమంలో పాల్గొన్న ఆకుల ఇంద్రసేనారెడ్డి



**శుభ తెలంగాణ :**చౌటుప్పల్ మున్సిపాలిటీ లక్కారం లోని ఎనిమిదో వార్డులో యువ మిత్ర యూత్ అసోసియేషన్ , ఎస్సీ కాలనీ లో నీ అంబేద్కర్ యూత్, ఆదర్శ యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన వినాయకుని విగ్రహ ప్రతిష్ట పూజా కార్యక్రమంలో చౌటుప్పల్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఆకుల ఇంద్రసేనారెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొని పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆకాష్ ప్రజా ఫౌండేషన్ చైర్మన్ దుబ్బాక ఆకాశరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ కుటుంబ పాలనకు చరమగీతం పాడుదాం: సి ఎన్ రెడ్డి

- బిజెపి నాయకులు సి.ఎన్.రెడ్డి
- చెప్పేదొకటి చేసేదొకటి చేస్తున్న ఈ బిఆర్ఎస్ ప్రభుత్వం
- రాష్ట్రాన్ని కుటుంబ పాలన నుంచి కాపాడుకుందాం



**శుభ తెలంగాణ** :యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం కేంద్రంలోని జిల్లా నాయకులు సీఎన్ రెడ్డి విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ దేశ ప్రజలు నరేంద్ర మోడీని ఆయన చేసే సేవ సంక్షేమ పథకాలు బడుగు బలహీన వర్గాలకు అందుతున్నాయి. అందుకని స్వాగతిస్తున్నారు ఇది దేశ ప్రజలు గమనించాలి మూడోసారి కూడా దేశ ప్రధాని నరేంద్ర మోడీ అవుతారు అప్పుడు భారతదేశాన్ని ప్రపంచంలోనే నెంబర్ వన్ గా అగ్రస్థానంలో నిలబెట్టే దమ్మున్న పార్టీ బిజెపి పార్టీయేనని దేశ ప్రజలు తెలంగాణ ప్రజలు గమనించాలి తెలంగాణలో మార్పు మొదలైంది తెలంగాణను బంగారు తెలంగాణ ప్రజలు సాధించుకోవాలంటే అది సాధ్యము కా బిజెపి పార్టీ వలనే సాధ్యం పడుతుంది ఈ విషయం తెలంగాణ ప్రజలు గమనించాలి కెసిఆర్ తెలంగాణలో మాయమాటలతో కాలయాపన చేస్తూ మోసం చేసుకుంటూ ప్రజలను పీడిస్తూ నాలుగు కుటుంబాలు మాత్రమే పరిపాలన చేస్తున్నారు తెలంగాణలో నిత్యవసర సరుకులకు ధర అడ్డు అదుపు లేవు బడుగు బలహీన వర్గాలు నిత్యవసర వస్తువులు కొనే ధరలు అందుబాటులో లేవు కెసిఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ఏ ఒక్కటి పూర్తి చేయలేని వ్యక్తి తెలంగాణలో నియంత పాలన కొనసాగిస్తున్నారు. భువనగిరి నియోజకవర్గంలో ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి 10 సంవత్సరాల కాలంలో ఎమ్మెల్యే అయినా పది నిమిషాలు అసెంబ్లీలో మాట్లాడలేని వ్యక్తి, నియోజకవర్గంలో అన్ని ప్రాంతాలలో అవగాహన లేని వ్యక్తి ఈ విషయం నియోజకవర్గ ప్రజలు గమనించాలి కాంగ్రెస్ బిఆర్ఎస్ పార్టీలు రెండు ఒకటే ఈ విషయము ఓటర్లు గమనించి రానున్న ఎలక్షన్లలో టిఆర్ఎస్ కు కాంగ్రెస్ కు సరైన గుణపాఠం చెప్పాలని నాలుగు కోట్ల మంది కోసం తెచ్చుకున్న తెలంగాణను నాలుగు కుటుంబాలు నుండి విముక్తి పొందే విధంగా ప్రజలు ఆలోచన మార్పు రావాలని ఈ సందర్భంగా మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలను కెసిఆర్ కాపీ కొట్టి అవి మేమే పంపిణీ చేస్తున్నట్టుగా ప్రజలకు మాయమాటలు చెబుతూ, ఆయన ప్రవేశపెట్టిన పథకాలన్నీ కేవలం బీఆర్ఎస్ కు సంబంధించిన వ్యక్తులకు మాత్రమే చెందుతున్నాయని ఆయన అన్నారు. దీనికి ఉదాహరణగా కేసీఆర్ ప్రవేశపెట్టిన దళిత బంధు పథకాన్ని తీసుకోవచ్చు అందులో కమిషన్లు తీసుకొని పథకాన్ని వారికి చెందిన వారికి మాత్రమే బదిలీ చేస్తున్నారు. రాబోయే ఎన్నికలలో కాంగ్రెస్కు ఓటు వేసిన బిఆర్ఎస్ కు ఓటు వేసిన రాష్ట్రాన్ని మరింత అప్పుల ఊబిలోకి తీసుకుపోవడానికి ప్రధాన కారణం అవుతుంది అందుకోసం ప్రజలు గమనించి మనం ఏ పార్టీలో అయితే, ఎవరి పాలనలోనైతే రాష్ట్రం దేశం అభివృద్ధి చెందుతుందో ఒకసారి ఆలోచించి ఈ కుటుంబ పాలన నుంచి విముక్తి పొందాలని ఆయన ప్రజలకు తెలియజేశారు.

# నకిలీ రబ్బర్ స్టాంప్‌లు/డాక్యుమెంట్‌లను పాల్పడిన ఆర్గనైజ్డ్ రాకెట్‌ను గుట్టు రట్టు చేసిన పోలీసులు




**శుభ తెలంగాణ** :ఎస్ ఓ టి బాలానగర్ జోన్‌తో పాటు కెపిహెచ్ బి %డ% కూకట్‌పల్లి పోలీసులతో కలిసి నకిలీ రబ్బర్ స్టాంప్‌లు/డాక్యుమెంట్‌లను సృష్టించడం ద్వారా జి హెచ్ ఎం సి, హెచ్‌ఎమ్‌డిఎబ్యాండ్‌మెంట్ యొక్క నకిలీ రబ్బర్ స్టాంప్‌లు సృష్టించి లోన్ మోసాలకు పాల్పడిన ఆర్గనైజ్డ్ రాకెట్‌ను ఛేదించారు. టి సి., రెండు కేసులు బుక్ చేసి, 18 మందిని అరెస్టు చేశారు. ప్రభుత్వ శాఖల 687 నకిలీ రబ్బర్ స్టాంపులు మరియు 1,180 నకిలీ సర్టిఫికేట్‌లను స్వాధీనం చేసుకున్నారు

**రెండు సందర్భాల్లోనూ నిర్భందించటం:**

1. నకిలీ రబ్బరు స్టాంపులు-687
2. నకిలీ సర్టిఫికెట్లు/పత్రాలు-1,180
3. ల్యాప్‌టాప్‌లు-10
4. సి పి యు-08
5. మానిటర్లు-08
6. ప్రింటర్లు-02
7. స్టాంపుల తయారీ యంత్రం-01
8. స్టాంపులు ఫలషేర్-01
9. మొబైల్ ఫోన్లు-57
10. ద్విచక్ర వాహనం-01

అన్ని విలువ రూ. 10 కోట్లు మరియు అంతకంటే ఎక్కువ.

2 కేసులు నమోదు చేయబడ్డాయి.

కేసు – %× %నిర్దిష్ట సమాచారం మేరకు బాలానగర్ జోన్‌లోని స్పెషల్ ఆపరేషన్స్ టీమ్ (ఎస్ ఓ టి) కే పి హెచ్ బి, పిఎస్ తో పాటు రుణం మోసాలకు పాల్పడిన 06 మంది వ్యక్తులను అదుపులోకి తీసుకున్నారు, నిందితుల నుండి 660 నకిలీ రబ్బరు స్టాంపులు మరియు 645 నకిలీ సర్టిఫికేట్లు/పత్రాలు స్వాధీనం చేసుకున్నారు. రబ్బరు స్టాంపులు మరియు నకిలీ సర్టిఫికేట్లు/పత్రాలు జి హెచ్ ఎం సి, హెచ్‌ఎండిఏ రెవెన్యూ శాఖ మొదలైన వాటికి చెందినవి.

నిందితుడి వివరాలు: –

1) ఘంటా రంగారావు, మేడ్చల్ జిల్లా. (నకిలీ రబ్బరు స్టాంపులు మరియు ధృవపత్రాలు/పత్రాలను సృష్టించడం మరియు ఉపయోగించడం).
2) శివన్నగారి మాణిక్‌ప్రభు, కే పి హెచ్ బి కాలనీ. (రబ్బరు స్టాంప్ మేకర్).
3) పంచకర్ల నాగ మల్లేశ్వరరావు, కూకట్‌పల్లి (ఏజెంట్).
4) కొత్తపల్లి సుధాకర్ రావు, కుకట్‌పల్లి (లోన్ కన్సల్టెంట్).
5) కాగిత సేతారామరాజు ఏపాండు, మేడ్చల్. (మోసపూరిత ధృవపత్రాలు/పత్రాలను ముద్రించడం).
6) కొండేటి చంద్రశేఖర్ రావు,జీడిమెట్ల.(టాంపరింగ్ లే అవుట్ ప్లాన్స్)నిందితుడు ప్రొఫైల్ %డ% ఎం ఓ (కేసు-1):

హౌసింగ్ లోన్ ప్రక్రియలో, నిబంధనల ప్రకారం విచలనాలు మరియు అక్రమాలతో కూడిన కస్టమర్ లోన్ ఫైల్ తిరస్కరించబడుతుంది. పేర్కొన్న కస్టమర్ హౌసింగ్ లోన్ల కోసం లోన్ కన్సల్టెంట్స్ మరియు ఏజెంట్లను సంప్రదిస్తారు. జి. రంగారావు జీడిమెట్ల పీఎస్(2005), మీర్‌పేట పీఎస్(2012)లో నకిలీ రబ్బరు స్టాంపులు, డాక్యుమెంట్లు ఉపయోగించి రెండు క్రిమినల్ కేసుల్లో నిందితుడిగా ఉన్నారు. ఈ సందర్భంలో జి.రంగారావు వివిధ ప్రభుత్వ శాఖల నకిలీ రబ్బరు స్టాంపులు మరియు పత్రాలను ఉపయోగించి మోసపూరిత పద్ధతిలో ఫిరాయింపులు మరియు అక్రమాలను సరిచేస్తున్నాడు. సుధాకర్ లోన్ కన్సల్టెంట్, నాగ మల్లేశ్వర్ రావు లోన్ ఏజెంట్, సీతారామరాజు నకిలీ డాక్యుమెంట్లు సృష్టిస్తున్నాడు, చంద్ర శేఖర్ లేఅవుట్/బిల్డింగ్ ప్లాన్‌లను తారుమారు చేస్తున్నాడు. ఈ కేసులో నిందితులందరూ కలిసి సులువుగా డబ్బు సంపాదించడం ప్రారంభించారు. .

కస్టమర్ రుణ ప్రక్రియ కోసం సుధాకర్ (లోన్ కన్సల్టెంట్) మరియు నాగ మల్లేశ్వర్ రావు (ఏజెంట్)లను సంప్రదిస్తారు, ఈ ఏజెంట్లు అక్రమాలను గుర్తించి, అక్రమాల ప్రకారం నకిలీ రబ్బరు స్టాంపులు మరియు పత్రాలను సృష్టించినందుకు నిందితుడైన వ్యక్తి అంటే రంగారావును ఆశ్రయిస్తారు. తర్వాత రంగారావు ఒక్కొక్కరికి రూ.1,000/-లకు నకిలీ రబ్బరు స్టాంపులు తయారు చేసినందుకు మాణిక్ ప్రభుని ఆశ్రయిస్తారు, అక్రమాలకు సంబంధించి నకిలీ ప్రభుత్వ ప్రొసీడింగ్స్ కాపీలను అందించినందుకు రంగారావు సీతారామరాజును ఆశ్రయిస్తారు మరియు చంద్ర శేఖర్ ఒక్కొక్కరికి రూ.2,000/- చొప్పున నకిలీ లేఅవుట్ ప్లాన్‌లు అందిస్తున్నారు. . రంగారావు ఒక్కో పత్రానికి దాదాపు 5,000 నుండి 10,000 వరకు వసూలు చేస్తారు.

నకిలీ/కల్పిత రుణ ఫైల్ పూర్తయిన తర్వాత, తదుపరి ప్రక్రియ కోసం కస్టమర్ బ్యాంకర్‌కి లోన్ ఫైల్‌ను సమర్పిస్తారు. ఈ ప్రక్రియలో లోన్ కన్సల్టెంట్‌లు/ఏజెంట్‌లు బ్యాంకర్లు, లీగల్ ప్యానెల్ అడ్వకేట్‌లు మరియు వాల్యుయేటర్‌లు మొదలైన వారితో సమన్వయంతో లోన్ ప్రక్రియను అనుసరిస్తారు, లోన్ మొత్తం ఆధారంగా 3% నుండి 4% వరకు కమీషన్ ప్రాతిపదికన కస్టమర్‌కు లోన్ మొత్తానికి తుది ఆమోదం కోసం. . ఈ సందర్భంలో మోసపూరిత పద్ధతిలో నకిలీ పత్రాలను పొందిన కస్టమర్లు అవసరాన్ని బట్టి 10 లక్షల రూపాయల కంటే ఎక్కువ రుణం పొందారు. ఈ సందర్భంలో ఇతర ఏజెంట్లు, బ్యాంకర్లు, అడ్వకేట్ ప్యానెల్లు మరియు వాల్యుయేటర్ల పాత్రను ధృవీకరించాలి.

స్వాధీన పరుచుకున్న వివరాలు:

1) నకిలీ స్టాంపులు: 660
2) నకిలీ సర్టిఫికెట్లు: 645
3) సి పి యు: 02
4) మానిటర్: 02
5) ప్రింటర్: 01
6) మొబైల్స్: 08
7) స్టాంప్ మేకింగ్ మెషిన్: 01
8) స్టాంపులు ఫ్లాషర్ మెషిన్: 01
9) ల్యాప్‌టాప్: 01
10) ఇంక్ రంగులు: 11 సీసాలు
11) టి వి ఎస్ జూపిటర్ నం: టి ఎస్ 08జీ బి 6141
12) ఖాళీ స్టాంపులు 346

కేసు- %××

%ఒక నిర్దిష్ట సమాచారం మేరకు స్పెషల్ ఆపరేషన్స్ టీమ్ (ఎస్ ఓ టి)), బాలానగర్ జోన్‌తో పాటు కూకట్‌పల్లి పి ఎస్ దాడులు నిర్వహించి బిజినెస్ లోన్ మోసాలకు పాల్పడిన 12 మందిని పట్టుకున్నారు. నిందితుల నుంచి 27 నకిలీ రబ్బరు స్టాంపులు, 535 నకిలీ సర్టిఫికెట్లు/పత్రాలను స్వాధీనం చేసుకున్నారు. రబ్బరు స్టాంపులు మరియు నకిలీ సర్టిఫికేట్లు/పత్రాలు కార్మిక శాఖకు చెందినవి.

నిందితుల వివరాలు:

1) వాక నాగి రెడ్డి, కూకట్‌పల్లి. (ఏబీ ఎల్) రుణాల యజమాని).
2) కరిమి షణ్ముఖ రావు, జగద్గిరిగుట్ట. (నిధి అసోసియేట్స్ యజమాని).
3) కొల్లి రామరాజు, (ఆర్ ఆర్ అసోసియేట్స్ యజమాని).
4) దొంతుల మణికనాట, కూకట్‌పల్లి. (డీఎంకే అసోసియేట్‌ల యజమాని).
5) రేవూరి దొర బాబు, జగద్గిరిగుట్ట. (ఏజెంట్).
6) బొత్స మహేష్, సంగారెడ్డి. (ఏజెంట్).
7) లక్ష్మణ్ రాకేష్ కుమార్, మేడ్చల్.(ఏజెంట్).
8) మెట్నాల చంటి, కూకట్‌పల్లి. (ఏ బి ఎల్ ఉద్యోగి).
9) పూరిమెట్ల నవీన్ కుమార్, కూకట్‌పల్లి. (ఏ బి ఎల్ ఉద్యోగి).
10) దాస్పల్లి వీరబాబు, హైద్. (డిఎంకె, ఉద్యోగి).
11) గొల్లమూడి రామ్ తివారీ, (డిఎంకె, ఉద్యోగి).
12) కొల్లి శంకర్ రావు, (ఆర్. ఆర్. ఉద్యోగి).

నిందితుడు ప్రొఫైల్ %డ% ఎం ఓ (కేసు- 2):

వ్యాపార రుణ ప్రక్రియలో, నిబంధనల ప్రకారం విచలనాలు మరియు అక్రమాలతో కూడిన కస్టమర్ లోన్ ఫైల్ తిరస్కరించబడుతుంది. అక్రమాలను అధిగమించడానికి వ్యాపార రుణాల కోసం కస్టమర్ రుణ సలహాదారులు మరియు ఏజెంట్లను సంప్రదిస్తారు.

ఏ1 నుండి ఏ4 వరకు నిందితులు లోన్ కన్సల్టెంట్లు మరియు కూకట్‌పల్లి ప్రాంతంలోని ఏజెన్సీల యజమానులు, ఏ5 నుండి ఏ7 లోన్ ఏజెంట్లు, ఏ8 నుండి ఏ12 లోన్ కన్సల్టెంట్ల ఉద్యోగులు.

వ్యాపార రుణ ప్రక్రియ కోసం కస్టమర్ లోన్ కన్సల్టెంట్ మరియు ఏజెంట్లను సంప్రదిస్తారు, ఈ ఏజెంట్లు అక్రమాలను గుర్తిస్తారు మరియు అక్రమాలకు అనుగుణంగా నకిలీ రబ్బరు స్టాంపులు మరియు పత్రాలను సృష్టించడం కోసం లోన్ కన్సల్టెంట్‌లను సంప్రదిస్తారు. లోన్ ప్రాసెస్ కోసం ఈ అసోసియేట్‌లు ఇతర లైసెన్స్ ఏజెన్సీలతో టై అప్ చేయాలి, ఈ ప్రక్రియలో ఈ ఏజెన్సీలు లోన్ మొత్తం ప్రకారం 2% నుండి 3% వరకు అందుకుంటారు మరియు వారు సుమారు రూ. ఒక్కో కస్టమర్‌కు 10,000/- ప్రాసెసింగ్ ఫీజు. ఏజెంట్లతో కలిసి వారు కస్టమర్ల రుణ ఫైళ్లను ప్రాసెస్ చేస్తారు.

తరచుగా జరుగుతున్న అక్రమాల కారణంగా ఈ సహచరులు ఏజెంట్లతో కలిసి కార్మిక శాఖ యొక్క నకిలీ రబ్బరు స్టాంపులు మరియు ఇతర పత్రాలను ఉపయోగించి నకిలీ పత్రాలు/సర్టిఫికేట్‌లను సృష్టించి సంతకం చేయడం ద్వారా దానిని అధిగమించడానికి ఒక ప్రణాళికను రూపొందించారు మరియు వారి ప్రణాళికను అమలు చేసి పూర్తి పద్ధతిలో డబ్బు సంపాదించారు. ఈ సందర్భంలో ఇతర ఏజెంట్లు, బ్యాంకర్లు, అడ్వకేట్ ప్యానెల్లు మరియు వాల్యుయేటర్ల పాత్రను ధృవీకరించాలి

స్వాధీనం చేసుకున్న పరికరాలు

1) నకిలీ సర్టిఫికెట్లు: 535
2) నకిలీ స్టాంపులు: 27
3) ల్యాప్‌టాప్‌లు: 09
4) మొబైల్ ఫోన్లు: 49
5) సి పి యు: 06
6) మానిటర్లు: 06

ఎల్అండ్ఓ డీసీపీ బాలానగర్ శ్రీనివాస్‌రావు, ఐపీఎస్, డీసీపీ ఎస్ఓటీ రషీద్, ఎస్ఓటీ బాలానగర్ జోన్ అదనపు డీసీపీ శోభన్‌కుమార్ ఆధ్వర్యంలో అరెస్టులు జరిగాయి. కెపిహెచ్ బి మరియు కూకట్‌పల్లి పి ఎస్ తో పాటు ఎస్ ఓ టి) బాలానగర్ జోన్ బృందం చేసిన మంచి పని నిందితులను పట్టుకోవడంలో అపారమైన కృషి చేసింది మరియు వారు ప్రశంసలు మరియు తగిన ప్రతిఫలాన్ని పొందేందుకు అర్హులు.

సలహా:

డయల్ 100 లేదా సైబరాబాద్ వాట్సాప్ నంబర్ 9490617444 ద్వారా నకిలీ సర్టిఫికెట్లు/పత్రాలకు సంబంధించిన ఏదైనా సమాచారం గురించి పోలీసులకు తెలియజేయాలని పౌరులు ఇందుమూలంగా అభ్యర్థించబడ్డారు. వారి గుర్తింపు గోప్యంగా ఉంచబడుతుంది.

పోలీస్ కమీషనర్,

సైబరాబాద్.

# కొంతమందికె దళిత బంధు ఇచ్చి కాలనీలో గొడవలు పెట్టొద్దు

- సంతులాల్ పోడు ఎస్ సి కాలనీకి దళిత బంధు ఇవ్వద్దు
- కాలనీ వాసుల దర్నా



**శుభ తెలంగాణ** :మహబూబాబాద్ జిల్లా బయ్యారం: మండలంలోని సంతులాల్ పోడు ఎస్ కాలనీకి చెందిన దళితులు తెలంగాణ ప్రభుత్వం ఇప్తున్న దళిత బంధు ఆర్థికంగా ఉన్న వారికి దళిత బంధు ఇచ్చేందుకు ప్రజా ప్రతినిధులు అధికారులు ప్రయత్నం చేస్తున్నారని ఆరోపిస్తు మంగళవారం సత్యనారాయణ పురం గ్రామ సమీపంలో ఇల్లందు- మహబూబాబాద్ ప్రధాన రహదారిపై దళితులు దర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా బంక సునిత, నెమలి సురేస్ మాట్లాడుతూ దళిత బంధు పేదవారికి ఇవ్వాలని , అలా కాకుండా ఉన్న వారికి ఇచ్చి దళితుల మద్య తగవులు పెట్టవద్దని కోరారు. పొలాలు, ఇండ్లు, ప్రభుత్వ ఉద్యోగులకు దళిత బందు ఇచ్చేందుకు ప్రజా ప్రతినిదులు ప్రయత్నిస్తున్నారని వారు ఆరోపించారు. ప్రశాంతంగా ఉన్న గూడెలలో దళిత బంధు పేరిట పంచాయితీలు తీసుక రావద్దని , ఇస్తే అందరికి ఇవ్వాలని, లేని ఎడల మా గూడెంనకు దళిత బంధు బంధు చేయాలని ఎమ్మెల్యే హరిప్రియ నాయక్, జిల్లా కలెక్టర్ ను కోరారు . ఈ కార్యక్రమంలో మరికంటి రాజేష్, మేడ ఈదమ్మ, చెరుకు పల్లి కుమారి, బాలరాజు, శ్రీకాంత్, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

# రాణి రుద్రమ మహిళా కమిటీ ఆధ్వర్యంలో వినాయక ఉత్సవాలు



**శుభ తెలంగాణ** : చౌటుప్పల్ విద్యానగర్ లో వినాయకుడి నవరాత్రి ఉత్సవాలు రాణి రుద్రమ ఉత్సవ కమిటీ అధ్యక్షురాలు పోలోజు శ్రీలత ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. వినాయకుడికి లడ్డు ప్రసాదం భక్తులు సమర్పించారు. ఆ కాలనీ మహిళలు ఒక్కటై వినాయక ఉత్సవ కమిటీని ఏర్పాటు చేసుకున్నారు. వారే స్వయంగా మండపాన్ని ప్రత్యేకంగా నిర్మించి, విద్యుత్తు దీపాలతో తోరణాలతో అలంకరించారు. వినాయకుడి ప్రతిమను ప్రతిష్టించి శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించి భక్తులకు ప్రసాదాన్ని పంపిణీ చేశారు. పూజలకు హాజరైన భక్తులకు నుదుట గంధం, తిలకం దిద్ది ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో రాణి రుద్రమ ఉత్సవ కమిటీ అధ్యక్షురాలు పోలోజు శ్రీలత, ఉష, పద్మ, రమ్య, ఝాన్సీ, సంధ్య, రమణ, మంగమ్మ తదితరులు పాల్గొన్నారు.

# ప్రత్యేక పార్లమెంటు సమావేశంలోనే ఎస్సీ వర్గీకరణ కు చట్టబద్ధత కల్పించాలి

**అల్వాల్ రాజు ఎమ్మార్పీఎస్ జిల్లా కార్యదర్శి...**

**శుభ తెలంగాణ** :ఎస్సి వర్గీకరణ అత్యవసర పార్లమెంట్ సమావేశాలలో ప్రవేశ పెట్టాలని డిమాండ్ చేస్తూ బచ్చన్నపేట మండల కేంద్రంలో ఎం ఎస్ పి . ఎమ్మార్పీఎస్ కో ఇన్చార్జ్ కర్రే శ్రీనువాస్ ఆధ్వర్యంలో ముఖ్య అతిథిలుగా ఎమ్మార్పీఎస్ జిల్లా కార్యదర్శి అల్వాల్ రాజు,కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఈదులకంటి వెంకటరెడ్డి,ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు అల్వల నర్సింగరావు హాజరై మాట్లాడుతూ...

కేంద్ర ప్రభుత్వం అత్యవసరంగా జరుపుతున్న 5 రోజుల ప్రత్యేక పార్లమెంట్ సమావేశాలలో ఎస్సీ వర్గీకరణ బిల్లు పెట్టి చట్టబద్ధతకల్పించి,ప్రధాన ఎజెండాగా ఉండేలా చూడాలని డిమాండ్ చేశారు. ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా అందరూ ఉన్నప్పటికీ కేవలం బిజెపి చిత్తశుద్ధి చూపకపోవడం వల్లే ఆలస్యం అవుతుందని అన్నారు. సాక్షాతూ ప్రధానమంత్రి హామీ ఇచ్చిన ఇప్పటికీ వర్గీకరణ జరగకపోవడం బిజెపి నిర్లక్ష్యానికి నిదర్శనమని అన్నారు. దేశంలో ఎవరు అడగని సమస్యలను పరిష్కారం చేస్తున్న బిజెపి మాదిగలు 30 ఏళ్లుగా కోరుతున్న ఎస్సీ వర్గీకరణను ఎందుకు పరిష్కారం చేయటం లేదని ప్రశ్నించారు.వర్గీకరణ చేయకపోతే దక్షిణ భారతదేశ వ్యాప్తంగా బిజెపి రాజకీయంగా భూస్థాపితం అవుతుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పాకాల కుమారస్వామి మాదిగ, నల్ల అంజయ్య మాదిగ,గంధ మల్ల మల్లేష్ మాదిగ, వడ్డేపల్లి యాకం రెడ్డి,పైసా సిద్ధులు, బీసీ నాయకులు కుక్కుడాల పుల్లయ్య,ఆరా బాలయ్య,శ్రీకాంత్,రాగి చెట్టు శ్రీను, తదితరులు పాల్గొన్నారు...



## రాంనగర్ యూత్ అండ్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షునిగా శామల లింగస్వామి



**శుభ తెలంగాణ** : చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రం 13వ వార్డు రాంనగర్ యూత్ అండ్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కమిటీని గౌరవ అధ్యక్షులు చింతల బాబు, బోదుల లింగస్వామి, పాక చిరంజీవి, కడెం జానీ, ఎర్ర సాని శేఖర్, బొమ్మిరెడ్డి జీవన్ రెడ్డి, వినాయక ఉత్సవ కమిటీ అధ్యక్షుడు జటంగి రవి, యూత్ సభ్యుల సమక్షంలో మంగళవారం ఎన్నుకున్నారు. రాంనగర్ యూత్ అండ్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కమిటీ అధ్యక్షునిగా శామల లింగస్వామి, ఉపాధ్యక్షునిగా బుడ్డ సురేష్, ప్రధాన కార్యదర్శిగా కొత్తోజు వెంకటాచారి, కోశాధికారిగా బొల్లు ప్రవీణ్, కమిటీ సభ్యులుగా చింతల కిషన్, బోదుల యాదగిరి, కోనేటి కృష్ణ, ఎనమళ్ళ నర్సింహా, బుడ్డ పరమేష్, ఎనమళ్ళ రమణయ్య, పాక నవీన్, ఎనమళ్ళ ఎల్లేష్, కరెంటోతు శ్రీకాంత్ లు ఏకగ్రీవంగా ఎన్నుకయ్యారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు శామల లింగస్వామి మాట్లాడుతూ గౌరవ అధ్యక్షులు, యూత్ సభ్యుల సహకారంతో యూత్ ను ముందుకు తీసుకెళ్తానన్నారు. యూత్ కమిటి తరపున పలు సామాజిక సేవా కార్యక్రమాలు చేపడతానని, యూత్ అభ్యున్నతికి కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో యూత్ సభ్యులు, కాలనీ వాసులు పాల్గొన్నారు.

